శానిటరీ హైజిన్స్‌పై శిక్షణ

రాజంపేట, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రాజంపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులకు, సానిటరీ వర్కర్స్‌కు శానిటరీ హైజిన్స్‌పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈవో పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులపై శానిటరీ ఐజిన్ పాఠశాలలో మరుగుదొడ్లు, తరగతులు, పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఎంఎస్‌సీవో, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

సమస్యలతో.. స్వాగతం!



కామారెడ్డి గంజ్ పాఠశాల ఆవరణలోని దుస్థితి



కామారెడ్డిలోని హరిజన వాడ పాఠశాలలో మధ్యలోనే ఆగిపోయిన గదుల నిర్మాణ పనులు

- నేటి నుంచి ప్రారంభం కానున్న పాఠశాలలు
- ఏళ్లు గడుస్తున్నా పూర్తికాని మన ఊరు-మన బడి పనులు
- ఇప్పటికీ కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు
- బిల్లులు రాకపోవడంతో పనులు ఆపేసిన కాంట్రాక్టర్లు
- అధ్వానంగా మారిన మరుగుదొడ్లు, బాత్రూంలు
- తాగేందుకు, ఇతర అవసరాలకు నీరు కూడా లేని వైనం
- వానొస్తే పలు పాఠశాలల్లోని విద్యార్థులకు ఇబ్బందులే..
- పాఠశాలలకు వెళ్లని కొందరు ఉపాధ్యాయులు
- నిబంధనలు పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలు
- జిల్లా విద్యాశాఖాధికారుల చర్యలు కరువు

కామారెడ్డి టౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): గత రెండు, మూడు నెలలుగా పాఠశాలలకు సెలవులు ఉండడంతో ఇటు పిల్లలు, అటు తల్లిదండ్రులు బంధువుల ఇళ్లకు, శుభకార్యాలకు వెళ్తు ఆనందంగా గడిపారు. నేటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కావడం, ఎండాకాలం సెలవులు ముగియడంతో ఇక పిల్లలకు, తల్లిదండ్రులకు షెడ్యూల్ పెట్టుకుని బిజీబిజీగా గడపాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు సైతం వారి విధులలో పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నారు. జిల్లాలో నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండడంతో ప్రభుత్వ పాఠశాలలను 'ఆంధ్రజ్యోతి' బృందం పరిశీలించగా ఎప్పటిలాగే పలుచోట్ల సమస్యలు తాండవిస్తూ కనిపించాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను తొలగించడంతో పంచాయతీ, మున్సిపల్ సిబ్బందితోనే పరిశుభ్ర పనులు చేపడుతున్నా అవి పూర్తిస్థాయిలో ఎక్కడా కొనసాగడం లేదు. పలు మండలాల్లో పాఠశాలలు శిథిలావస్థకు చేరినా అందులోనే పాఠాలు కొనసాగుతుండడంతో పాటు సౌకర్యాల లేమితో పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా విద్యార్థులు ఇబ్బందులు పడక తప్పదనే అభిప్రాయాలు విద్యార్థి సంఘ నాయకులు వ్యక్తం చేస్తున్నారు. పలు పాఠశాలల్లో విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేక అయితే ఇంటికి లేదంటే బహిరంగ ప్రదేశాలకు ఒంటికి, రెంటికి విద్యార్థులు వెళ్లాల్సి వస్తోంది. కనీసం తాగేందుకు, ఇతర అవసరాలకు నీరు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వానొస్తే పలు పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలు లేకపోలేదు. ఇక ప్రైవేట్ పాఠశాలల పరిస్థితి అలానే ఉంది. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలకు వేలు ఫీజులు లాగుతూ కనీస అర్హతలేని వారితో బోధించడమేకాకుండా కొన్ని తరగతుల వరకే అనుమతులు తీసుకుని పై తరగతుల వరకు పాఠశాలలను కొనసాగిస్తున్నారు. ఇటీవల పలు పాఠశాలలకు అనుమతులు లేవని విద్యాశాఖ అధికారులు తల్లిదండ్రులకు సూచనలు చేశారే కాని ఆ పాఠశాలలపై శాఖాపరమైన చర్యలకు మాత్రం పూనుకోలేదని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొంటున్నారు. పుస్తకాలు, నోట్‌బుక్‌లు, పాఠశాల డ్రెస్‌లు అమ్మవద్దని విద్యాశాఖాధికారులు చెబుతున్నారే తప్ప ఆయా పాఠశాలలపై మాత్రం చర్యలకు ముందుకు కదలడం లేదనే ఆరోపిస్తున్నారు.

అధ్వానంగా మారిన ప్రభుత్వ పాఠశాల పరిసరాలు

జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని పలు పాఠశాలల్లో మరుగుదొడ్లు, బాత్రూంలు అధ్వానంగా మారాయి. పలు పాఠశాలల్లో గత ప్రభుత్వ హయాంలో మన ఊరు-మన బడి కింద బాత్‌రూంలు నిర్మించినప్పటికీ అవి విద్యార్థులకు అందుబాటులోకి లేకుండా పోయాయి. కొన్ని చోట్ల నాణ్యత లేని పనులు చేపట్టడంతో మూన్నాళ్లకే మూలకు చేరగా మరికొన్నిచోట్ల బిల్లులు రాక పనులు మధ్యలోనే ఆగిపోయాయి. సరైన మరుగుదొడ్లు, బాత్రూంలు లేకపోవడంతో కొన్ని పాఠశాలల్లోని విద్యార్థులు పాఠశాల ఆవరణలోనే ఒంటికి, రెంటికి పోవాల్సిన పరిస్థితి ఉంది. మూత్ర విసర్జన, మల విసర్జనతో చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిజనవాడ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం మధ్యలోనే ఆగిపోయి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకు పురోగతి లేక వేసిన సలాకాలు తుప్పుపట్టిపోతున్నాయి. బాలికల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులు చేతులు కడుకునేందుకు నిర్మించిన నల్లాలు పూర్తిగా పాడైపోయాయి. గంజ్ పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచి అధ్వానంగా తయారైంది. పాఠశాలల్లోకి విద్యార్థులు వెళ్లాలంటే ఆ నీటిలోంచే వెళ్లాల్సి ఉంటుంది. తాడ్వాయి మండలం బ్రహ్మణపల్లిలో ప్రభుత్వ పాఠశాల, బాత్రూంలు, మరుగుదొడ్ల భవనాలు శిథిలావస్థకు చేరాయి. ఇక గాంధారి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్లు, బాత్రూంలు అధ్వానస్థితిలో ఉన్నాయి. బాత్రూంలకు డోర్లు లేకపోవడంతో ఉన్నవాటికి అడ్డుగా పెట్టుకుని ఉపాధ్యాయులు, విద్యార్థులు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీబీపేట మండల కేంద్రంలోని ప్రాథమిక, బాలికల పాఠశాలలో మరుగుదొడ్ల, బాత్రూంల డోర్లు శిథిలావస్థకు చేరాయి. ఇక బాలికల పాఠశాలల్లో నిర్మించిన సెప్టిక్ ట్యాంక్ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో అది ప్రమాదకరంగా మారింది. బెంచీలు, చెక్కలు అడ్డుపెట్టినా విద్యార్థులు ఎవరైన అటువైపు వెళితే ప్రాణాపాయస్థితి ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. ఇక ఆ రెండు పాఠశాలల్లోని ఆవరణలలో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. భవనం పైపెచ్చులు కూలుతున్నాయి. బిచ్కుంద మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ఇంకా నిర్మాణంలో ఉండడంతో సరిపడా తరగతి గదులు లేక ఈ సంవత్సరం విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. రాజంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ప్రహరీ కూలి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం చేపట్టకపోవడంతో పశువులు పాఠశాలలోకి వచ్చి బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకతాయిలు రాత్రివేళలో అసాంఘిక కార్యకలాపాలకు వేదికలుగా మార్చుకుంటున్నారు. ఇక కొన్ని పాఠశాలల్లో తాగునీటి సౌకర్యం లేక అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులు, సిబ్బంది గత ఏడాది నానా అవస్థలు పడ్డారు. పలు పాఠశాలల్లో విద్యుత్ సమస్య సైతం ఉండడంతో పాటు ఆకతాయిలు వేసవి సెలవుల్లో చేసిన వీరంగానికి బెంచీలు, తలుపులు విరిగిపోయి విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఉన్నాయి.కొన్ని మండలాల్లో పరిసరాలని వస్తువులను పాడుచేసి విద్యార్థులకు

(మిగతా 8వ పేజీలో)



బ్రహ్మణపల్లిలో శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం



తుక్కోజివాడిలో ..



బిచ్కుందలో ఇంకా పనులు పూర్తికాని పాఠశాల భవనం



బీబీపేటలోని బాలికల పాఠశాలలో బాత్రూంల పరిస్థితి



గాంధారి పాఠశాలలో బాత్రూంలు, మరుగుదొడ్ల పరిస్థితి

నరేంద్రమోదీ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

- ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్రమోదీ హయాంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ప్రధాని మోదీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న భారతదేశాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతున్న వ్యక్తి నరేంద్ర మోదీ అని అన్నారు. ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయని అన్నారు. దేశ ప్రజలే తన కుటుంబ సభ్యులుగా మోదీ భావిస్తున్నారని ఆర్టికల్ 370 రద్దు చేయడమే కాకుండా రామజన్మ భూమిని నిర్మించాడని తెలిపారు. దేశంలోని అన్ని గ్రామాలకు 90 శాతం నిధులను మంజూరు చేసి రోడ్లను వేయడం జరిగిందన్నారు. విదేశాల్లో ఉన్న 22 వేల మంది భారతీయులను మోదీ భారతదేశానికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రతీ రంగానికి నిధులను మంజూరు చేస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దాయాది దేశం పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడడంతో పాటు ఆ దేశంలో తిష్టవేసిన ఉగ్రవాదులు పాకిస్థాన్ సహకారంతో కాశ్మీర్‌లోని పహల్గావ్‌లో అమాయక ప్రజలను పొట్టన పెట్టుకుంటే ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఒంట్లో వణుకు పుట్టేలా చేశారని అన్నారు. మహిళల సింధూరాన్ని చేరిపిన వారికి ఆ మహిళలతోనే తగిన బుద్ధి చెప్పారని అన్నారు. ఇలాంటి ప్రధాని దొరకడం మన అదృష్టమన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు నీలం చిన్నరాజులు, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాణాల లక్ష్మారెడ్డి, పైలా కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, నాయకులు నరేందర్, సురేష్, వేణు, సంతోష్, అనిత, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, బాలమణి, హారిక, ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీవో శ్రీనివాస్‌రెడ్డి

ఫిట్‌నెస్ లేని బస్సుల్లో పిల్లలను తరలించొద్దు

- జిల్లా రవాణాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): ఫిట్‌నెస్ లేని బస్సుల్లో పాఠశాల పిల్లలను తరలించొద్దని జిల్లా రవాణాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్‌లో విద్యా సంస్థల బస్సు డ్రైవర్లు, యాజమాన్యాలకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్కూల్ బస్సు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు, యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. స్కూల్ వద్ద పిల్లలు రోడ్డు దాటుతున్నప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఫిట్‌నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే జప్తుచేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ సిబ్బంది శ్రీనివాస్, నాగలక్ష్మీ, కానిస్టేబుల్స్, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా కృషి

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి



మాట్లాడుతున్న గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి టౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా చేయడంతో పాటు ప్రతీ కార్యకర్త, నాయకున్ని కలుపుకుని పోతే పార్టీ బలో పేతానికి కృషి చేస్తానని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తూ అహర్నిశలు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చినా కార్యకర్తకు అండగా నిలుస్తు వారి సమస్య పరిష్కారం చేసేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా చూస్తానని తెలిపారు. రాహుల్‌గాంధీ ఆలోచనలతో ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్, బీసీ కులగణన చేసి తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలు, నాయకులు స్థానిక సంస్థల్లో పోటీ చేసి విజయం సాధించాలని పార్టీ తరపున నిలిచిన అభ్యర్థుల గెలుపునకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రవి, అన్వర్, పాత శివకృష్ణమూర్తి, చాట్ల వంశీ, జూలూరి సుధాకర్, పంపరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అస్వస్థతకు గురైన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

- పరామర్శించిన ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



గంప గోవర్ధన్‌ను పరామర్శిస్తున్న ప్రశాంత్‌రెడ్డి

కామారెడ్డి, జూన్ 11(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్‌పై వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలు విచారణలో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని కమిషనర్ ఎదుట హాజరయ్యారు. కేసీఆర్ వెంట వెళ్లిన మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అస్వస్థతకు గురయ్యారు. గమనించిన స్థానిక నేతలు వెంటనే గంప గోవర్ధన్‌ను హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. యశోదలో చికిత్స పొందుతున్న గంప గోవర్ధన్‌ను మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం గంప గోవర్ధన్ ఆరోగ్యం బాగానే ఉందని విశ్రాంతి తీసుకుంటే సరిపోతుందని వైద్యులు తెలిపినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

నాలుగు రోజులుగా వెలగని వీధి లైట్లు



- అంధకారంలో నాగిరెడ్డిపేట
- ఎంసీబీ చెడిపోయి కాలిపోయిన వైర్లు
- పట్టించుకోని అధికారులు

7

అధికార పార్టీలో.. అసంతృప్తి!

- రాష్ట్రస్థాయి పార్టీ పదవులు దక్కకపోవడంపై నారాజ్
- టీపీసీసీ జంబో కమిటీలో ఇద్దరికే చోటు
- కామారెడ్డికే రెండు పదవులు
- ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడకు దక్కని చోటు
- పదవులు ఆశించిన నేతలకు భంగపాటు
- ఆ నియోజకవర్గ కాంగ్రెస్ నేతల్లో తీవ్ర నైరాశ్యం

కామారెడ్డి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పదేళ్ల పాటు అధికారానికి దూరమైన కాంగ్రెస్ ఏడాదిన్నర కిందట ఆ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో మొదటి నుంచి పార్టీలోనే కొనసాగుతున్న నేతలు, కార్యకర్తలు పదవులపై ఆశలు పెట్టుకున్నారు. నామినేట్ పదవులతో పాటు పార్టీ పదవులు అయిన దక్కుతాయని ఆశిస్తూ వచ్చారు. కానీ కామారెడ్డి జిల్లాలోని అధికార పార్టీ కాంగ్రెస్‌లో పలువురు సీనియర్ నేతలకు నామినేట్ పదవులు కాదు కదా పార్టీ పదవులు దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో పదవులు ఆశించిన జిల్లా నేతలకు భంగపాటే మిగిలింది. ఆ పార్టీ కష్టకాలంలో జెండాను మోసిన నేతలకు నిరాశే మిగిలింది. టీపీసీసీ జంబో కమిటీని అధిష్ఠానం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో కామారెడ్డి మినహాయిస్తే ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాల్లోని సీనియర్ నేతలకు చోటు దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారు.

కామారెడ్డికే రెండు పదవులు

అధికార పార్టీ కాంగ్రెస్‌లో పార్టీ పరంగా పదవుల కోలాహలం నడుస్తోంది. టీపీసీసీతో పాటు జిల్లా, మండల, బ్లాక్ స్థాయి కమిటీల ఏర్పాటుకు పార్టీ చర్యలు చేపట్టింది. అయితే ఇందులో భాగంగా మొదట టీపీసీసీ జంబో కమిటీని అధిష్ఠానం ప్రకటించింది. టీపీసీసీ కార్యవర్గంలో 69 మంది ప్రధాన కార్యదర్శులు, 29 మంది ఉపాధ్యక్షులను నియమించారు. ఈ కమిటీల్లో జిల్లా నుంచి కామారెడ్డి నియోజక వర్గానికి మాత్రమే చోటు దక్కింది. నియోజకవర్గం నుంచి గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డిలు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. మిగతా మూడు నియోజకవర్గాలకు అధిష్ఠానం మొండి చేయి చూపిందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

ఆ నియోజకవర్గాలకు దక్కని నామినేట్, పార్టీ పదవులు

కామారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గాలను మినహాయిస్తే ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాల్లో పార్టీ పదవులు కాదుకదా నామినేట్ పదవులు దక్కకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో ఈ రెండు నియోజకవర్గాల్లోనే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. వారి గెలుపు కోసం నిరంతరం శ్రమించిన ఎమ్మెల్యేలు ఉన్న తమకు పార్టీ పదవులు కూడా దక్కకపోవడంతో ఆ నియోజకవర్గంలోని సీనియర్ నేతలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ కోసం పని చేస్తున్న వారికి, జెండా మోసిన సీనియర్లకు పదవుల్లోనూ ఏ రకమైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని సీనియర్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ బలంగా ఉన్నప్పటికీ వివిధ కార్యక్రమాలు చేస్తూ పార్టీ నేతలు ముందుకు పోతున్నారు.

(మిగతా 8వ పేజీలో)

పశువుల ఎముకలు ఆరబెట్టడాన్ని అరికట్టాలి



బోధన్ సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బోధన్‌రూరల్,జూన్11(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని పశువధ శాల ఎదురుగా పశువుల ఎముకలను ఆరబెట్టడంతో అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని దీని వల్ల రైతులు, కాలనీవాసులు భయాందోళన పడాల్సిన వస్తుందని బుధవారం కాలనీవాసులు, రైతులు సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పంట పొలాల్లోకి వెళ్లాలంటే తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని, దీని వల్ల పంట పొలంలో పని చేయడానికి కూలీలు సైతం రావడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పశువధ శాల వద్ద పశువుల కళేబరాలను, దుర్గంధాలను తొలగించడంతో మున్సిపల్ సిబ్బంది జాప్యం చేయడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఇకనైన పశువుల ఎముకలు ఆరబెడుతున్న హడ్డీవాలా ఆటలను అరికట్టాలని డిమాండ్ చేశారు. గతంలో హెచ్చరించిప్పుడు మానేశారని మళ్లీ మొదలు పెట్టడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే పశువధ శాల వద్ద వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించడంతో పాటు ఎముకలు ఆరబెట్టకుండా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్మీర్ సాయిలు, ఎం.సురేష్, గణేష్, శంకర్, సాయిబాబా, నరేష్, సతీష్, గంగాధర్‌లతో తదితరులు పాల్గొన్నారు.

పచ్చలనడ్కుడలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వేల్పూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చల నడ్కుడ గ్రామంలో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ఆరుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గుడాలమోహన్, జిల్లా కిసాన్‌కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు టక్కరి గంగాధర్ ఆధ్వర్యంలో అందజేశారు. సీఎంఆర్ఎఫ్ మంజూరుకు కృషి చేసిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి సునీల్‌కుమార్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిలకు లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్టువతల నర్సారెడ్డి, గోర్తె చక్రపాణి, గడ్డాల నర్సయ్య, కుర్మ రాజేందర్, నచ్చన్నగారి గంగారెడ్డి తదితరులున్నారు.

టీయూసీఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

నిజామాబాద్ కల్చరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఈనెల 21, 22 తేదీలలో నిర్వహించతలపెట్టిన రాష్ట్ర ప్రథమ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కోటగల్లిలోగల ఎన్ఆర్ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభ టీయూసీఐ రాష్ట్ర ప్రధాన మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పంట మార్పిడి పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలి

మెండోర, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రైతులు పంట మార్పిడి పాటించి సుస్థిరి ఆదాయాన్ని పొందాలని రుద్రూర్ కృషి విజ్ఞాన్ కేంద్రం శాస్త్రవేత్తలు సౌందర్య, వెంకటరెడ్డి, వసంత్ సూచించారు. బుధవారం వెల్కటూర్‌లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వాడి సాగుఖర్చు తగ్గించడం అవసరం మేరకు రసాయనాలను వినియోగించి నేల ఆరోగ్యం కాపాడాలన్నారు. రశీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందాలన్నారు. చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెంజర్ల సొసైటీ వైస్ చైర్మన్ ముస్కు సంతోష్‌రెడ్డి, ఏఈవోలు సాయిక్రిష్ణ, సంధ్యారేఖ, రాజేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంఈవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో స్వామి



సమావేశంలో పాల్గొన్న హెచ్‌ఎంలు, ఏజెన్సీ నిర్వాహకులు

భీమ్‌గల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో స్వామి తెలిపారు. పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభమ వుతున్న తరుణంలో పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అలాగే విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఫీసొద్దిన్, ఎడ్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌రూరల్: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండే ఏజెన్సీ నిర్వహకులు వంటచేసే సమయంలో శుభ్రత పాటించాలని ఆర్మూర్ ఎంఈవో రాజ్‌గంగారాం అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. వర్షాకాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.విద్యార్థులకు మంచి భోజనం అందించేందుకు ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహకులు సమన్వయంతో పనిచేయాలన్నారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు శ్రీనివాస్, లక్ష్మీనర్సయ్య, రవీందర్, చేతన కుమారి, రాగి జగదీష్, గంగాధర్, ముక్తా రుద్దిన్, ఇందిరా, సదాశివ్, నరేందర్, అనసూయ, విజయ, పద్మ పాల్గొన్నారు.

కోటగిరి: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని పోతంగల్ ఎంఈవో శంకర్ సూచించారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం కోటగిరి, పోతంగల్ మండలాల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో శంకర్ మాట్లాడుతూ పాఠశాలలు పునర్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు మధ్యాహ్నంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. ఈకార్యక్రమంలో కోటగిరి ఎంఈవో శ్రీనివాస్ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాయిలు, అలివేలు తదితతరులు పాల్గొన్నారు.

బాల్కొండ: పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించాలని బాల్కొండ ఎంఈవో బట్టు రాజేశ్వర్ అన్నారు. బుధ వారం బాల్కొండలో ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న బోజన ఏజెన్సీలకు సమావేశం నిర్వహించారు. మధ్యాహ్న బోజన విషయంలో హెచ్‌ఎంలు, ఏజెన్సీలు సమన్వయం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం,మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహ కులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మధ్యాహ్నభోజన ఏజెన్సీల నిర్వాహకులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ విద్యార్థులకు మెరు గైన భోజనం అందించే విధంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానో పాధ్యా యులు చర్యలు తీసుకోవాలని ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి కోరారు.నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమవుతున్న కారణంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ముప్కాల్: ముప్కాల్ మండలంలోని ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వేంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైవ శ్రీనివాస్ తనవంతు సహయంగా రూ. 15వేల నోట్‌పుస్తకాలు, పెన్నులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈవో జక్కుల రవికుమార్ చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగారాం, కొత్తపల్లి రవి, నవీన్, లక్ష్మణ్, శ్రీనివాస్, సుదాకర్, రఘు పాల్గొన్నారు.

వేల్పూర్ : మండలంలోని మోతె ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మోతె వడ్డెర కాలనీ, మోతె శివారులోని కేసీఆర్ కాలనీలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి బడిఈడు పిల్లలను మోతె పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వైద్యగణేష్ మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం వల్ల తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించిందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఉత్సవం చూపారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గణేష్, పీఆర్‌టీయు మండల ప్రధాన కార్యదర్శి నర్సింహారావు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

ప్రభుత్వ కళాశాలలోనే చేర్పించాలని ప్రచారం



విద్యార్థినిని కళాశాలలో చేర్చుకుంటున్న అధ్యాపకులు

ఆర్మూర్ రూరల్ , జూన్11 (ఆంధ్రజ్యోతి): పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు ఆర్మూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ బుధవారం గ్రామాలలో అధ్యాపకులు ప్రచారం నిర్వహించారు. అధ్యాపకుల బృందం పెర్కిట్, గగ్గుపల్లి, ఇస్సాపల్లి గ్రామాలతో పాటు ఆర్మూర్ పట్టణంలో ఇంటింటి తిరిగి పదవ తరగతి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని విద్యార్థులకు ఉచిత హాస్టల్ వసతితో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేసి నాణ్యమైన విద్యను బోధిస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పదిమంది విద్యార్థులను కళాశాలలో చేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయానంద్‌రెడ్డి, చంద్రశేఖర్, సుభాష్, చంద్రమోహన్, లక్ష్మణ్, నరేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్‌పల్లిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్

బోధన్‌రూరల్,జూన్11(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని ఊట్‌పల్లి, రాజీవ్ నగర్ తండా గ్రామాలలో బుధవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కింద ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. టీబీ రోగాల నిర్ధారణ కోసం 85 మంది ప్రజల కఫం నమూనాలు సేకరించారు. 13మందిని చాతి ఎక్స్‌రే కోసం బోధన్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బాలసుబ్రమణ్యన్, డాక్టర్ రూప, డాక్టర్ అనస్‌వుల్లా, సుభాష్, ప్రియాంక, రాజేందర్, మొబైల్ ఐసీటీసీ బృందం తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి ఎంపీడీవోగా శ్రీనివాస్ రెడ్డి

కోటగిరి,జూన్11(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీనివాస్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాస్ రెడ్డి నెలన్నర క్రితం సెలవులో వెళ్లారు. పోతంగల్ ఎంపీడీవో చందర్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. బుధవారం ఎంపీడీవో చందర్ నుండి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.

జిల్లా అంతటా 'అమ్మమాట అంగన్‌వాడి బాట' కార్యక్రమం

నిజామాబాద్‌అర్బన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఆనంద్‌నగర్ అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈనెల 10వ తేదీ నుంచి 17 వరకు వివిధ కార్యక్రమాలతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అంగన్‌వాడి టీచర్ సుమతి కౌశల్ తెలిపారు. అంగన్‌వాడిలలో కొత్త పిల్లలను చేర్చుకోవడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడి కేంద్రాలను అందంగా అలంకరించడం, తల్లిదండ్రులకు స్వాగతం పలికి సెల్ఫీలు తీసుకోవడంఇళ్లను సందర్శించడం వంటి కార్యక్రమాలను నిర్వ హించనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆశావర్కర్‌స్వప్న,పిల్లల తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

వేల్పూర్: వేల్పూర్ మండల కేంద్రంలోని మూడవ అంగన్‌వాడి కేంద్రంలో బుధవారం అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రాన్ని అందంగా అలంకరించి కేంద్రంలో కూడా బడిగంట మోగించి పిల్లలకు, తల్లులకు పువ్వులతో స్వాగతం పలి కారు. కొత్తగా అంగన్‌వాడి కేంద్రంలో నమోదైన పిల్లల ఫోటోల కూడా తయారు చేసి అందించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ ఉషారాణి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అంగన్‌వాడి కేంద్రాలు కూడా పని చేస్తాయని పిల్లలకు సెలబస్ కార్యక్రమం ఆటలు, పాటలు, కథలు చెప్పడం జరుగుతుందని వివరించారు. తల్లులకు, పిల్లలకు ఈ సందర్భంగా అంగన్‌వాడి కేంద్రంలో ఎగ్‌బిర్యాని, పాయాసం వంటి పోషకాలున్న ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ ఉషారాణి, అంగన్‌వాడి టీచర్ వసంత, వెల్ఫర్ లక్ష్మీనర్సు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: మూడు సంవత్సరాలలోపు చిన్నారులందరిని అంగన్‌వాడి పాఠశాలల్లోకి పంపి మెరుగైన విద్యాబోధన తల్లిదండ్రులు చిన్నారులకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం డిచ్‌పల్లి మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో అమ్మమాట అంగన్‌వాడి బాట పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ బుజ్జి పాల్గొన్నారు.

సిరికొండ: సిరికొండ మండలం చీమన్‌పల్లి గ్రామంలో బుధవారం అంగన్‌వాడి బడిబాట నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మూడు సంవత్సరాల పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించకుండా అంగన్‌వాడిలో చేర్పించాలని సూపర్‌వైజర్ అరుణకుమారి, అంగన్‌వాడి టీచర్లు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

నవీపేట: మండలంలోని పలు గ్రామాలలో బుధవారం అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అమ్మమాట, అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారులకు ఎగ్ బిర్యాని అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



వేల్పూర్ అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమం నిర్వహిస్తున్న సూపర్‌వైజర్

బోధన్‌రూరల్: ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు విద్య బోధనతో పాటు భోజనం అందించడం జరుగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో పద్మ అన్నారు. బుధవారం బోదన్ పట్టణంలోని ఆచన్‌పల్లిలో నిర్వహించిన అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని తద్వారా ప్రభుత్వం అందించే పౌష్టికాహారంతో పాటు మంచి విద్య బోధన అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ నందిని, రాజ్ కుమార్, జిల్లా మహిళ సాధికారిత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న,అంగన్‌వాడీ టీచర్లు రేణుక, లక్ష్మి, ఆయాలు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

నవీపేట,జూన్11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివాజీనగర్ కాలనీకి చెందిన వగిరే విక్కీ (25) అదృశ్యమయ్యాడని ఎస్ఐ వినయ్ తెలిపారు. మేస్త్రీ పని చేసే విక్కీ మద్యానికి బానిస కాగా ఇటీవల అతనికి మతిస్థిమితం బాగా లేదని అన్నారు. ఈ నెల 9న బయటకు వెళ్లిన అతడు తిరిగి ఇంటికి చేరుకోలేదని అన్నారు. భార్య నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టాలి'

ఎడపల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రైతులు సమగ్ర సస్య రక్షణ చర్యలు చేపట్టి సుస్థిర ఆదాయం పొందాలని ప్రాంతీయ చెరుకు, వరి పరిశోధన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్తలు ఆకుల దినేష్, శ్రీలత అన్నారు. బుధవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రాంతీయ చెరుకు వరి పరిశోధన కేంద్రం రుద్రూర్ శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అదికారి జ్యోతి, రైతులు తదితరలు ఉన్నారు.

'5 కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుంది'

బోధన్‌రూరల్, జూన్11 (ఆంధ్రజ్యోతి): రేషన్ షాపుల్లో ప్రజలకు ఇచ్చే ఆరుకిలోల బియ్యంలో 5కిలోల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని బీజేపీ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్ అన్నారు. బుధవారం మండలంలోని పెగడాపల్లి, కల్దుర్కి గ్రామాలలో రేషన్ షాపుల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపీ ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, వెంకటేష్, ఉపాధ్యక్షులు సాయిలు, మాజీ మండల అధ్యక్షులు మనోహర్, జీలకర ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ రాజన్న, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

'ప్రణాళిక బద్ధంగా విత్తనాలు, ఎరువులు అందజేయాలి'

నిజామాబాద్ కల్చరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులు పొలంబాట పట్టారని అందుకు అనుగుణంగా వర్షాలు కురుస్తున్నాయని ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా విత్తనాలు ఎరువులు అందజేయాలని తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం నాందేవ్‌వాడలోని జిల్లా కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి పెద్దివెంకట్రాములుతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా 600 రూపాయల కనీస వేతనాలు అమలు చేయాలని, ఉపాధి హామీ పనులకు సంవత్సరానికి 200 దినాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి నర్రాశంకర్, లక్ష్మణ్, లక్ష్మి, చంద్రకాంత్, రాజేశ్వరి, శేఖర్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

పిప్రి, మగ్గిడి గ్రామాల్లో టౌన్‌ఫ్రీడర్ బ్రేకర్ల బిగింపు

ఆర్మూర్ రూరల్ , జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్రి, మగ్గిడి విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో బుధవారం 11 కేవీ టౌన్ ఫ్రీడర్ బ్రేకర్లను అమర్చారు. నూతనంగా అమర్చిన టౌన్ బ్రేకర్లను ట్రాన్స్‌కో ఎస్ఈ రవీందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ, డీఈఈ, ఏడీఈ, ఏఈలను గ్రామస్తులు సన్మానించారు. టౌన్ బ్రేకర్లు అమర్చడంతో గ్రామాల్లో ఎక్కడ ఎలాంటి సమస్యలున్నా విద్యుత్ సరఫరాను పరిమితంగా నిలిపివేసే అవకాశం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ డీఈఈ రాజేశ్వర్‌రావు, ఏడీఈ శ్రీనివాస్, పెర్కిట్ ఏఈ మౌనికరెడ్డి, లైన్‌ఇన్స్‌పెక్టర్ బాపురావు, లైన్‌మేన్ శ్రీనివాస్, వీడీసీ అధ్యక్షుడు సన్నెం నర్సారెడ్డి, ఈదుల శ్రీనివాస్, చెర్యాల శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

'సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం'

మెండోర, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మండల కాంగ్రెస్ నాయకుడు చందు అన్నారు. బుధవారం మండలంలోని పోచంపాడ్ గ్రామంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు మంజూరుకు కృషి చేసిన ముత్యాల సునీల్‌కుమార్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయ భూముల కౌలు వేలంపాట

ఎడపల్లి, జూన్11(ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకంపేట గ్రామ శివారులోగల శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి ఆలయ వ్యవసాయ భూమి కౌలు వేలంపాటను బుధవారం నిర్వహించినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయ జూనియర్ సహాయకులు ఏ. సుమన్ తెలిపారు. రాణాకలాన్ గ్రామ శివారులోని మూడు ప్రాంతాల్లో గల 7 ఎకరాల 5గుంట భూమికి కౌలు వేలంపాట నిర్వహించగా ఒక చోటులోని సర్వే నంబర్లు 1104, 1105, 1107లో గల ఎకరం 15 గుంటల భూమిని 59,500 రూపాయలకు రాణాకలాన్ గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మన్ సంవత్సరం కౌలుకు తీసుకున్నాడన్నారు. మిగతా భూమికి సరైన వేలంపాట రానందున వేలంను వాయిదా వేసినట్లు తెలిపారు.

ముదిరాజ్ మండల కమిటీ ఎన్నిక

డొంకేశ్వర్ , జూన్11 (ఆంధ్రజ్యోతి): మండల ముదిరాజ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో ఆయా గ్రామాలకు చెందిన సభ్యులు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా రాజేశ్వర్, ఉపాధ్యక్షుడిగా మద్దులు రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా అనిల్, క్యాషియర్‌గా గంగారాంరాములు, పెద్ద గొండ మోహన్, ఆకుల రాములు, బోజన్న, నడ్పిగంగారాం, గంగకిషన్, సాయికుమార్, రాజేశ్వర్, జక్కం కిషన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ముదిరాజ్‌ల ఐక్యత కోసం కలిసిక ట్టుగా పోరాటం చేయవల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కులస్థులు వేల్పూర్ శ్యాం, పెద్ద గొండ శీను, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పలి మండల బీజేవైఎం అధ్యక్షుడిగా గణేష్ ఎంపిక

కమ్మర్‌పల్లి, మే 11: (ఆంధ్రజ్యోతి) కమ్మర్‌పల్లి మండల బీజేవైఎం అధ్యక్షుడుగా కమ్మర్‌పల్లికి చెందిన కొత్తపల్లి గణేష్ ఏకాగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యలయంలో మండలఅ కార్యకర్తల సమావేశః నిర్వహించగా జిల్లా పార్టీ బాధ్యల ఆదేశాలమెరకు గణేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తనపై నమ్మకంతో తనకు మండల బీజేవైఎం అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు ఎంపీ ధర్మపురి అర్వింద్, బీజేపీ బాల్కొండ ఇన్‌చార్జ్ మల్లికార్జున్ రెడ్డి తనను సిపారస్ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు బద్దం రమేష్ రెడ్డి, మండల కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతు మంగల గ్రామాల స్థాయిలో పార్టీ బలోపేతానికి తనవంతుకృషిచేస్తానని నూతన అధ్యక్షుడు గణేష్ అన్నారు.

పంట మార్పిడిపై అవగాహన సదస్సు

నందిపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ప్రతీ రైతు పంటల మార్పిడిలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రుద్రూర్ ప్రాంతీయ చెరకు, వరి పరిశోదన స్థానం శాస్త్రవేత్త సాయి చరణ్ అన్నారు. బుధవారం నందిపేట మండలం సిద్దాపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ సమన్వయంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ యూరియ వినియోగం తగ్గించాలని సూచించారు. పంటల సాగు ఖర్చు తగ్గిస్తూ మందులు పిచికారీ చేయాలని రైతులను కోరారు. ఏకరం పొలంలో 4 నుంచి 6 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేస్తే కాండం తొలుచు పురుగు యొక్క ఉధృతిని తగ్గించవచ్చని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొపేసర్ ఎం ప్రశాంతి, రైతు నాయకుడు కోటపాటి నరసింహ నాయుడు, ఏవో జ్యోత్స్న భవాణి, సొసైటి చైర్మెన్ కార్తీక్ రెడ్డి వివిద శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

నాగంపేట్‌లో ఆయిల్‌ఫాం కోత మొదలు

ముప్కాల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని నాగంపేట్‌లో 2022-23 సంవత్సరంలో నాటిన ఆయిల్‌పాం బుధవారం కోతకోసినట్లు బాల్కొండ డివిజన్ ఉద్యాణ అధికారి రుద్ర వినాయక్ తెలిపారు. నాగంపేట్‌లోని బద్దం ముత్యంరెడ్డి రెండున్నర ఎకరాలలో నాటిన ఆయిల్‌పాం మొదటి కోతలో 1.3 టన్నుల దిగుబడి వచ్చిందని ప్రస్తుతం టన్నుధర 18వేల 748 రూపాయలు ఉందని ఆయన తెలిపారు. ఖర్చు తక్కువగా ఉందని రైతులు ముందుకు వచ్చి పంటసాగు చేయాలని ఆయన సూచించారు.

భక్తిశ్రద్ధలతో వటసావిత్రి వ్రతం

నిజామాబాద్ కల్చరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పది కాలాల పాటు పసుపు కుంకుమలతో సౌభాగ్యంగా ఉండాలని వేడుకుంటూ వటసావత్రి వ్రతం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా బుధవారం మహిళలు ఘనంగా వటసావిత్రి పూజలు చేశారు. పర్వదినాన్ని పురస్కరించుకొని భర్త ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకుంటూ రావిచెట్టుకు దారం చుట్టుతూ ప్రత్యేక పూజలు చేశారు. దీంతో పాటు గ్రామాలలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని రైతులు ఎడ్లకు పూజలు నిర్వహించి పొలాల్లో సాగుపనులను ప్రారంభించారు. గ్రామాలు మొదలు కొని మం డలాల్లో ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని కార్యక్రమాలు నిర్వహిం చారు.

ముప్కాల్ : ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం ముప్కాల్ మండలంలో వరసావిత్రి పూజలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. ఆలయాలలోని మహిళలు మర్రిచెట్టు వద్ద పూజలు నిర్వహించారు. వర్షకాలం ప్రారంభం అవుతున్న పాడిపంటలు సంమృద్ధిగా పండి, పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉండాలని మర్రిచెట్టుకు దారం చుట్టి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం ఒకరినొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

నవీపేట : మండలంలోని పలు గ్రామాలలో బుధవారం మహిళలు వట సావిత్రి వ్రతం నిర్వహించారు. ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకుని స్థానికంగా ఉన్న మర్రి చెట్టుకు దారం చుట్టి మామిడి పండ్లను ప్రసాదంగా సమర్పించారు. సావిత్రి యమ ధర్మరాజుతో పోరాడి తన భర్త ప్రాణాలను తిరిగి ఇదే రోజున పొందిందని మహిళలు పేర్కొన్నారు. పాడిపంటలు చల్లగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు.

బోధన్‌రూరల్: బోధన్ పట్టణంలోని మారుతీ మందిరంలో సత్యగంగా, ఏరువాక పౌర్ణమి సందర్భంగా మారుతి మందిరంలో మహిళలు రావి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ భర్తలు ఆరోగ్యంగా ఉ ండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ పూజలు నిర్వహించడం జరుగుతుందని వేద పండితులు ప్రవీణ్ మహరాజ్ తెలిపారు. ఈ పూజల వల్ల ఎన్నో లాభాలు ఉంటాయని ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు మహిళలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో భక్తులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

మోర్తాడ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయితీ కార్మికులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండలంలోని జీపీ కార్మికులు ఆందోళన చేశారు. నిజామాబాద్ జిల్లా రూరల్ కామారెడ్డి సంయుక్త వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్ కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ మోర్తాడ్, ఇతర మండలాలలో మూడు నెలలుగా జీపీ కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్మికులు చేస్తున్న పనికి సరైన రీతిలో వేనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతీనెల వేతనాలు చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు అనం తరం మండల పరిషత్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకురాలు సత్తెమ్మ, మండల నాయకులు దశరత్, లక్ష్మణ్, మజీద్, నర్సయ్య, నాగమణి, ముత్తెన్న, రాజు, గజానంద్, సువర్ణ, మండలంలోని పలు గ్రామాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

నోట్‌పుస్తకాల వితరణ

ముప్కాల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలంలోని ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు వేంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైవ శ్రీనివాస్ తనవంతు సహయంగా రూ. 15వేల నోట్‌పుస్తకాలు, పెన్నులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈవో జక్కుల రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు, దుస్తువులు, ఉచిత బోజనం నాణ్యమైన విద్య అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంగారాం, కొత్తపల్లి రవి, నవీన్, లక్ష్మణ్, శ్రీనివాస్, సుదాకర్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

భార్య మృతికి కారణమైన భర్త అరెస్టు

జక్రాన్‌పల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాలనగర్ గ్రామానికి చెందిన గుంజె అక్షయ మృతికి కారణమైన భర్త సునీల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై మాలిక్‌రహ్మాన్ తెలిపారు. గత నాలుగురోజుల క్రితం నిజామాబాద్‌లోని నాగారాంకు చెందిన పల్లపు సునీల్ భార్య అక్షయను శరీరకంగా వేధిస్తుండంతో పుట్టింకికి వచ్చిందని భర్త వేదింపులు తాళలేక ఆమె అదే రోజు ఇంట్లో ఎవరు లేని సమ యంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఎస్సై తెలిపారు. ఈ కేసులో నిందితుడైన అక్షయ భర్త పల్లపు సునీల్‌ను అరెస్టు చేసి రిమాండ్ తరలించామని ఎస్సై తెలిపారు.

మత్తుపదార్థాల నిరోధానికి చర్యలు తీసుకోవాలి

● కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కామారెడ్డిటౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి):మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృతస్థాయిలో అవగాహన చేపట్టాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం యాంటి నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలునిర్వహించిన దాడులు, స్వాదీనం చేసుకున్న మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ యాంటి నార్కోటిక్స్ విభాగం ఇన్‌చార్జ్ సోమనాథం కలెక్టర్‌కు వివరించారు. ఇటీవల కాలంలో సుమారు రూ.42.98 కోట్ల విలువ చేసే అల్పాజోలం నిల్వలను సీజ్‌చేశామని తెలిపారు. నిరంతరం దాడులు కొనసాగిస్తునే వీటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ రవికుమార్ పాల్గొన్నారు.

మాచారెడ్డిలో అమ్మమాట అంగన్‌వాడీ బాట ప్రారంభం

మాచారెడ్డి : అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని బుధవారం మాచారెడ్డిలో జిల్లా కలెక్టర్ ఆశీష్‌సంగ్వాన్ ప్రారంబించారు. ఈ సందర్భంగా అంగన్వాడి చిన్నారులకు ఎగ్‌బిర్యానీ కలెక్టర్ తినిపించి కిచెన్ గార్డెన్‌లో బీర, కాకర, సోరకాయ వంటి తీగజాతి మొక్కలను నాటారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో న్యూట్రీ గార్డెన్, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పిల్లల పౌష్టికాహారం ఉద్దేశించి పోషణ అభియాన్‌లో సరైనా డేటా ఇవ్వాలని బాలింతలు, గర్భవతులు పౌష్టిహారాన్ని విధిగా స్వీకరించాలని దీనికి తగిన ఏర్పాట్లు అంగన్‌వాడీ అధికారులు, టీచర్లు, సంబంధిత అధికారులు పర్యావేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపి, ఎంపీవో సురేందర్‌రెడ్డి, డీడబ్ల్యూవో ప్రమీల, పీడీపీవో రోసిస్మా, ఐసీడీఎస్ సూపరిండెంట్ అరుణ్‌భాస్కర్, ఏంఈవో, ఏపీవో సాయిబాబా, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఆస్మాబేగం, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేర్చాలి

మోర్తాడ్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు కోరారు. బుధవారం మండలంలోని దొన్కల్ గ్రామంలో శెట్‌పల్లి, ధర్మోరా, దొన్కల్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావే శంలో ముత్యాల రాములు మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్, గృహజ్యోతి పథకం, మహాలక్ష్మీ పథకం, వృద్ధాప్య పించన్‌లు, ఇతర పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ రంజిత్, ఆనంద్, గడ్డం అనిల్, వై. శ్రీనివాస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్లు



బోధన్ నుంచి అమ్దాపూర్ వెళ్లే దారిలో పడిపోయి ఉన్న చెట్టు

● పట్టించుకునే వారు కరువు

బోధన్‌రూరల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ఈదురు గాలులతో బోధన్, అమ్దాపూర్ తదితర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలోని ప్రధాన రహదారులపై చెట్లు పడిపోయాయి. వీటిని తీయించడంలో ఎవరు పట్టించుకోవడం లేదని అమ్దాపూర్ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్లు ప్రమాదకరంగా మారాయి. ఇటు నుంచి అటు నుంచి వస్తున్న వాహనాలు ఈ చెట్లు పడిపోవడంతో కనిపించడం లేదు. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుంది. సంబంధిత అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైన సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై పడ్డ చెట్లను పక్కకు జరిపించి ప్రమాదాల నివారణకు తోడ్పడాలన్నారు.

సిరికొండలో..

సిరికొండ: సిరికొండ సమీపాన రోడ్డుకడ్డంగా ఈదురు గాలికి తుమ్మ చెట్టు పడిపోయి భీమ్‌గల్-సిరికొండ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక ఇండియన్ పెట్రోల్‌బంకు వద్ద బుధవారం రాత్రి గాలికి తుమ్మ చెట్టు పడిపోయింది. దీని వల్ల భీమ్‌గల్-సిరికొండ మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సిరికొండ నుంచి న్యావనంది, రావుట్ల, చిన్న వాల్గోట్ గ్రామాలకు రాకపోకలు నిలిచి పోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. చెట్టు పడిపోయిన విషయాన్ని ఎస్సై ఎల్.రామ్ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. ఎస్సై స్పందించి జేసీబీతో పడిపోయిన చెట్టును తొలగించి రాకపోకలకు అడ్డంకి లేకుండా చేశారు. ప్రస్తుతం వాహన చోదకులు, ఇతర వాహనాలు యథావిధిగా నడుస్తున్నాయి.



సిరికొండ సమీపాన పడిపోయిన తుమ్మ చెట్టు



తొలగిస్తున్న పోలీసులు

నాలుగు రోజులుగా వెలగని స్ట్రీట్ లైట్లు

● కాలనీలో అంధకారం



విద్యుత్ స్తంభానికి అమర్చిన ఎంసీబీ చెడిపోయిన మీటర్ వద్ద కాలిపోయిన విద్యుత్ వైర్లు

నాగిరెడ్డిపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గోపాల్ పేట్ ఇందిరానగర్ కాలనీలో స్ట్రీట్‌లైట్‌లకు (బజారు లైట్లు) సంబంధించిన ఎంసీబీ చెడిపోయి వైర్లు కాలిపోవడంతో గత నాలుగు రోజులుగా కాలనీలో స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని కాలనీవాసులు తెలిపారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి ప్రక్కన ఇందిరా నగర్ కాలనీ వద్ద విద్యుత్తు స్తంభానికి ఏర్పాటు చేసిన స్ట్రీట్ లైట్‌లకు సంబంధించిన మీటర్ వద్ద ఎంసీబీ చెడిపోయి వైర్లు కాలిపోవడంతో కాలనీలో రాత్రి వేళ స్ట్రీట్ లైట్లు వెలుగక కాలనీలో అంధాకారమైందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతున్నడంతో ప్రమాదకరంగా ఉందన్నారు. స్ట్రీట్ లైట్లకు సంబంధించిన ఎంసీబీ, వైర్లను మార్చడంలో స్థానిక గ్రామ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని కాలనీవాసుల ఆరోపిస్తున్నారు. వెంటనే సంబంధిత పంచాయతీ అధికారులు వెంటనే ఎంసీబీ, వైర్లను మార్చి కాలనీలో స్ట్రీట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి అండర్-17 బాక్సింగ్ పోటీలు



ఎంపికైన బాలలు

సుభాష్‌నగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి అండర్-17 బాక్సింగ్ పోటీలు రెండవ రోజు హోరా హోరీగా జరిగాయి. బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ మైదానంలో జరిగిన ఫైనల్ పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభ ను చాటారు. ఫైనల్ పోటీలు ఉత్కంఠగా జరిగాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చి న క్రీడాకారులు ఫైనల్ పోటీలో ప్రతిభచాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పోటీలో గెలిచిన క్రీడాకారులకు నిర్వాహకులు బహుమతులను అందజేశారు. గెలిచిన క్రీడాకారులు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీ లో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ శంషుద్దీన్, బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు అతేష ముద్దీన్, యాసిన్ పాల్గొన్నారు.

● బాలికల విభాగంలో ఎంపికైన వారు వీరే

అనుగ్రహ, హర్షిత, లితర్షన, కీర్తి అగర్వాల్, సుక్షిత, శరణ్‌రోజి, కన్య, జాహ్నవి, శ్రీవల్లి, తనుశ్రీ, రుద్రాణి, సిమిరితిరెడ్డి, అయుష్మిత.

● బాలుర విభాగంలో ఎంపికైన వారు వీరే

స్వప్నిల్, శ్రేయాన్స్, భార్గవ్, మాజ్‌బిన్ సయ్యద్, అలిబేగ్, వర్ధన్‌రావు, పవన్ సాయి, ఆయుష్ రాణే, ఉబేద్‌ఉద్దీన్, రహమాన్, తౌసిఫ్, అబ్దుల్ వాసే, జైశ్వాల్‌లు ఉన్నారు.



ఎంపికైన బాలికలు

ఉషా క్రీడా పోటీల్లో యువకుడికి బంగారు పతకం



మాస్కోలో సర్టిఫికేట్, గోల్డ్‌మెడల్‌ను పొందుతున్న మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్

నవీపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ఉషా క్రీడాపోటీల్లో మండలంలోని ఫత్తేనగర్ పంచాయతీ పరిధిలోని ఫస్ట్ ఫ్లాట్‌కు చెందిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ రష్యాలోని మాస్కోలో జరిగిన పోటీలలో బంగారు పతకం సాధించారు. ఉషా స్టార్ ఇంటర్నేషనల్ చాంపియన్ షిప్-2025 పోటీలలో 17దేశాల క్రీడాకారులు పాల్గొనగా మన దేశం నుంచి పాల్గొన్న మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ బంగారు పతాకం సాధించాడు. చిన్నతనం నుండి తనకు ఉషా క్రీడపోటీలలో ప్రావీణ్యం ఉందని దీనికి సంబంధించి పంజాబ్‌లోని పాటియాలలో శిక్షణ పొందినట్లు ఆయన పేర్కొన్నారు. తన విజయానికి కోచ్ మహ్మాద్ ఉమర్‌తో పాటు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉందని ఆయన పేర్కొన్నారు. తనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోచ్‌గా ఉద్యోగం కల్పించాలని దీంతో తాను ఆర్థికంగా నిలదొక్కుకోవడంతో పాటు మరింత మంది యువకులకు శిక్షణ అందించడం సాధ్యమవుతుందన్నారు. బుధవారం నవీపేటలో జరిగిన కార్యక్రమంలో మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్‌ను తహసీల్దార్ వెంకట రమణతో పాటు గోల్డెన్ తెలంగాణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాహెర్ బిన్ జాఫర్, ఎంఏ సుభాన్, జన వికాస్ సేవ సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, జావీద్ పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

● నేటి నుంచి పాఠశాల పునఃప్రారంభం

డిచ్‌పల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ పాఠశాల రేకులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ పూర్తిగా రంధ్రాలు ఏర్పడ్డాయి. చదువుకునే విద్యార్థులకుల ఈ పాఠశాల భవనం ఎప్పుడు కూలుతుందోనని భయాందోళన చెందుతున్నారు. ప్రభు త్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు పాఠశాలకు నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



డిచ్‌పల్లి- మిట్టపల్లిలో కూలేందుకు సిద్ధంగా ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల

బ్రేక్ డౌన్‌పై రైతుల నిరసన



సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన రైతులు

ధర్పల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): ధర్పల్లి సబ్‌స్టేషన్‌లో నెలకొన్న బ్రేక్ డౌన్‌పై రైతులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను రైతులు ముట్టడించారు. వారం రోజులుగా సబ్‌స్టేషన్‌లో బ్రేక్‌డౌన్ సమస్య వల్ల వ్యవసాయానికి అందించే విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. నారు వేసుకున్న రైతులు నీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. వారం రోజుల నుంచి సమస్య ఉన్నా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యుత్ సరఫరా నిరంతరాయంగా సాగడం లేదని రైతులు సబ్‌స్టేషన్‌కు తరలివచ్చారు. వారం రోజుల నుంచి విద్యుత్ సమస్య ఉన్నా సిబ్బంది స్పందించకపోవడం ఏమిటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖరీఫ్‌లో వ్యవసాయ పనులు ప్రారంభదశలోనే విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల నారుకు నీరు లేకుండాపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని పెద్ద సంఖ్యలో రైతులు సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. ఏఈ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రెండు రోజులుగా గాలివాన వల్ల విద్యుత్ సరఫరా వల్ల బ్రేక్ డౌన్ జరిగిందని యుద్ధప్రాతిపధికన పనులు పూర్తి చేశామని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటామని విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తా మని రైతులకు హామీ ఇచ్చారు. దీంతో రైతులు స్పందించి వెనుదిరిగారు.

మాదక ద్రవ్యాల నిరోధానికి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు

● అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

నిజామాబాద్ అర్బన్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిరోధానికి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటెక్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడప్రతులు, కరపత్రాలను అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్ బుధవారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ జోన్ డీఎస్పీ సోమనాథం అదనపు కలెక్టర్‌కు వివరించారు. ఇటీవల కాలంలో సుమారు రూ.42.98 కోట్ల విలువైన అల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేశామని, ఆల్ప్రోజోలం విక్రేతలను పట్టుకొని పకడ్బందీ విచారణ జరిపి పొరుగున ఉన్న మహారాష్ట్ర జిల్లాలో వాటి మూలాలు కనుగొని కంపెనీలపై దాడులు చేశామన్నారు. ఎక్కడైనా గంజాయి, క్లోరో హైడ్రేట్, డైజోఫామ్, ఆల్ప్రోజోలం వంటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లయితే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. టోల్‌ఫ్రీ నెంబర్ 1908కి ఫోన్ చేసి సమాచారం తెలియజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మతల్లి ఉత్సవాలు



గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్న గంగపుత్రులు



రుద్రూర్‌లో..

జక్రాన్‌పల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్, చింతలూర్‌లో బుధవారం గంగమ్మతల్లి ఉత్సవాలను గంగపుత్రులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అర్గుల్‌లో గంగమ్మతల్లికి నైవేద్యాలు వేసి మొక్కులు తీర్చుకున్నారు. చింతలూర్‌లో గంగమ్మ తల్లి ఆలయంలో గ్రామస్థులు గంగపుత్రలు ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మతల్లి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతలూర్ విడిసి సభ్యులు, అర్గుల్ గంగపుత్రులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు

రుద్రూరు: సత్య గంగ పౌర్ణమిని పురస్కరించుకుని మండలంలోని రుద్రూరు, అంబం(ఆర్) తదితర గ్రామాలలో గల గంగమ్మ తల్లి ఆలయాల వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో బోయి సంఘం కులస్థులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో ఘనంగా గంగమ్మ కళ్యాణం

మోర్తాడ్: మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మతల్లి కల్యాణం వైభవంగా జరిగింది. ఉదయం గంగపుత్రులు వలగొడుగుతో మహిళలు బోనాలు ఎత్తుకుని గ్రామ శివారులోని మునలమ్మ చెరువులో ఉన్న గంగమ్మతల్లి గుడివద్దకు తరలివెళ్లారు. మహిళలు, పురుషలు డప్పులతో ఊరేగింపుగా భారీ ఎత్తున ఊరేగింపులో పాల్గొన్నారు. మునలమ్మ చెరువులో ఉన్న గంగమ్మతల్లి గుడివద్ద కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గంగపుత్రులు సహపంక్తి బోజనం చేశారు. ఈ ఊరే గింపులో పాల్గొన్న మహిళలకు సంఘం ఆధ్వర్యంలో వందమదికి చీరలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్ద మనుష్యులు మగ్గిడి శంకర్, నవీన్, పోశన్న పాల్గొన్నారు.



మోర్తాడ్‌లో వలగొడుగుతో గంగమ్మ గుడివద్దకు ఊరేగింపుగా వెళ్తున్న గంగపుత్రులు

వైభవంగా పల్లకీసేవ

ధర్పల్లి, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధ వారం శివపార్వతుల పల్లకిసేవను అత్యంత వైభవంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామంలో పల్లకి సేవను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. శివపార్వతులతో పాటు గంగాదేవి సమేతుడైన అర్ధనారీ శ్వరుడు ఊరేగింపు ధర్పల్లితో పాటు సీతాయిపేట గ్రామంలో సైతం ఈ పల్లకిసేవను నిర్వహించారు. మహిళలు పల్లకి చుట్టూ జలాభిషేకం నిర్వహించారు. పల్లకి సాయంత్రానికి ధర్పల్లి ఊరచెరువు కట్టపై వెలసిన గంగమ్మ దేవాలయానికి తీసుకువచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ధర్పల్లి, సీతాయిపేట్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పల్లకీసేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.



పల్లకీసేవలో పాల్గొన్న గ్రామస్తులు

కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం కొత్త పథకం

● భూమి ఉన్న ప్రతీ రైతుకు ఐడీ కార్డు

● 11 అంకెలతో ప్రత్యేక నంబర్ కేటాయింపు

భీమ్‌గల్ రూరల్ , జూన్ 11 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫార్మర్ ఐడి పథకంతో రైతులకు ఎన్నో లాభాలు న్నాయి. కేంద్రపథకాలు ప్రతీ రైతుకు చేరాలన్న ఉద్దేశంతో ఈ పథకం ప్రవేశపెట్టింది. ఈ ప్రాజెక్టు కింద ప్రతీ రైతుకు 11 నెంబర్ల యూనిక్ ఐడి కేటాయించి వారికున్న భూమి రకం, సాగు, వ్యక్తిగత వివరాలను డిజిటల్ రూపంలో ప్రభుత్వం నమోదు చేస్తుంది. ఈ పథకం పై వ్యవసాయాధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ ఫార్మార్ ఐడీ రైతులకు అందించే డిజిటల్ గుర్తింపు కార్డు. ఇది ఆధార్‌కార్డుతో లింకై ఉంటుంది. ఈ 11 అంకెల ఐడిలో రైతు పేరు, ఆధార్ నెంబర్, పట్టాపాస్ బుక్ వివరాలు అదేవిధంగా భూమి రకం, ఎర్రనేల, నల్లనేల, తరి, మెట్ట, సర్వే నంబర్లు, సాగుచేసిన పంటల సమాచారం నమోదు చేస్తారు. ఈ-ఐడీ ద్వారా రైతు సాగు వివరాలు మొత్తం క్లిక్‌తో తెలుసుకోవచ్చు. కేంద్ర పథకాల అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చనే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టిరు. ఈ ఫార్మర్ ఐడిని ప్రస్తుతం వ్యవసాయాధికారులు రైతుల వివరాలను వెబ్‌సైట్ లో నమోదు చేసి 11 అంకెలా భూదార్ నంబర్‌ను ఇస్తున్నారు. త్వరలో ఈ సేవలు మీ సేవా కేంద్రాలలో కూడా అందుబాటులోకి రానున్నాయని వ్యవ సాయాధికారులు చెప్తున్నారు. ఈఫార్మర్ ఐడి నమోదుకు రైతులు తమవెంట పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డుకు లింకుచేసిన మెబైల్ నంబర్ తీసుకుని ఆయా వ్యవసాయాశాఖ కార్యాలయాలలో సంప్రదించాలి. ఈ యూనిక్ ఐడి ద్వారా రైతులను కేంద్రపథకాలతో అనుసందానం చేస్తారు. మండలంలోని ప్రతీ రైతు ఈఫార్మర్ ఐడిని నమోదు చేసుకుని కేంద్ర పథకాలు వినియోగించుకోవాలి. ఈ అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారు లు సూచిస్తున్నారు.

ఈ ఐడీ ద్వారా కేంద్ర పథకాలు పొందవచ్చు - పందెన భార్గవ్, ఏఈవో

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐడి ద్వారా ప్రభుత్వ పథకాలను పొందవచ్చు. అన్ని గ్రామాలలో భూమి ఉన్న రైతులు కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ ఐడిని నమోదు చేసుకోవాలి. ఈ ఐడి ఉంటేనే కేంద్ర పథకాలకు అర్హులవుతారు. ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడి కోసం రైతులు తమవెంట పట్టాపాస్‌బుక్, ఆధార్‌కార్డుకు లింకు వున్న మొబైల్‌ను తీసుకురావాల్సి ఉంటుంది.

లక్ష్మీనర్సింహస్వామి ఆలయ భూములకు వేలంపాట

ఎడపల్లి, జూన్11(ఆంధ్రజ్యోతి): మండలంలోని జానకంపేట గ్రామ శివారులోని లక్ష్మి నిర్సంహస్వామి ఆలయ వ్యవసాయ భూమి కౌలు వేలంపాటను బుధ వారం నిర్వహించినట్లు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయ జూనియర్ సహాయకులు సుమన్ తెలిపారు. ఠాణాకలాన్ గ్రామ శివారులోని మూడు ప్రాంతాల్లో గల 7 ఎకరాల 5గుంట భూమికి కౌలు వేలంపాట నిర్వహించగా ఒక చోటులోని సర్వే నంబర్లు 1104, 1105, 1107లో గల ఎకరం 15 గుంటల భూమిని రూ.59,500లకు ఠాణాకలాన్ గ్రామానికి చెందిన ఏనుగు లక్ష్మన్ సంవత్సరం కౌలుకు తీసుకున్నాడన్నారు. మిగతా భూమికి సరైన వేలంపాట రానందున వేలంను వాయిదా వేసినట్లు తెలిపారు.

అధికార పార్టీలో అసంతృప్తి

(5వ పేజీ తరువాయి)

పార్టీ పదవులు దక్కకపోవడంపై చర్చ

టీపీసీసీ జంబో కమిటీలో కామారెడ్డి నియోజకవర్గానికి తప్ప ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలకు పార్టీ పదవులు దక్కకపోవడంపై జిల్లా కాంగ్రెస్‌లోనే కాకుండా ఆయా నియోజకవర్గాల్లో చర్చ సాగుతోంది. ఎల్లారెడ్డి, జుక్కల్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఎందుకు ఇవ్వలేదని సీనియర్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ మూడునియోజకవర్గాలను పీసీసీ పట్టించుకోవడంలేదా.. నాయకులపై నమ్మకం లేదా.. రాష్ట్రస్థాయి ఉన్న నేతలు లేరా.. అని ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షుల పదవుల్లో అవకాశం ఇవ్వలేదా అని చర్చ సాగుతోంది. అయితే ఈ నియోజకవర్గాల్లో వర్గపోరు ఉండడంతోనే టీపీసీసీ కమిటీలు ఆ నియో జకవర్గాల్లోని సీనియర్ నేతలకు అవకాశం కల్పించలేదని వాదన వినిపిస్తోంది. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయి కార్యకర్తలను సమన్వయం చేసుకోవడంలో వారి సమస్యలను అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉండదని ఆ నియోజకవర్గంలోని సీనియర్ నేతలు వాపోతున్నారు.

వీధులు శుభ్రం చేయించిన అధికారులు



చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తున్న సిబ్బంది

నసురుల్లాబాద్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): గ్రామాలపై పట్టింపేది అని ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనానికి బుధవారం అధికారులు స్పందించారు. అంకోల్ గ్రామంలో రోడ్డు పక్కనే పడి ఉన్న చెత్తాచెదారాన్ని గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించారు. అలాగే అంకోల్ తండాలో నీటితొట్టెను కడిగిపించి శుభ్రంచేయించారు. దీంతో గ్రామస్తులు మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి పేపర్‌లో వచ్చిన కథనానికి అధికారులు స్పందించి శుభ్రం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు ఫార్మర్ ఐడీ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నసురుల్లాబాద్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మిర్జాపూర్ క్లస్టర్‌లోని రైతులు అందరూ ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఈవో గ్రీష్మ అన్నారు. బుధవారం మిర్జాపూర్ రైతువేదికలో ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రధాన మంత్రి కిసాన్ సమన్ నిధి, ఫసల్ బీమా, సాయిల్ హెల్త్ కార్డు వంటి పథకాలు వర్తిస్తాయని ఆమె అన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు కొత్త లెక్చరర్లు

నాగిరెడ్డిపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తొమ్మిది మంది కొత్త లెక్చరర్లు వచ్చినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నరేందర్ తెలిపారు. 12 మంది లెక్చరర్‌లకు గాను ప్రస్తుతం తొమ్మిది మంది లెక్చరర్లు వచ్చినట్లు, అందులో ఇద్దరు లెక్చరర్లు డిప్యూటేషన్‌పై వచ్చినట్లు ఏడుగురు గెస్ట్‌లెక్చరర్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ, విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలన్నారు.

తల్లీకూతురు అదృశ్యం



కూతురితో అదృశ్యమైన రూప

జుక్కల్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నఎడ్గి గ్రామానికి చెందిన బాలాజీ కూతురు రూప, మనవరాలు అదృశ్యమైనట్లు జుక్కల్ ఎస్సై భువనేశ్వర్ తెలిపారు. చిన్నఎడ్గి గ్రామానికి చెందిన బాలాజీకి నలుగురు సంతానం. ఇద్దరు కూతుళ్లు, ఇద్దరు కుమారులు. పెద్దకుమార్తె రూప (19)కు మిర్జాపూర్ గ్రామానికి చెందిన గణేష్‌తో వివాహం జరిగింది. భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో కూతురు రూప, మనవరాలిని తన ఇంటికి తీసుకొచ్చాడు. మంగళవారం రూప కూతురుతో కలిసి జుక్కల్ మార్కెట్‌కు వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతికినా జాడ తెలియలేదు. బుధవారం జుక్కల్‌పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు బాలాజీ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

అదుపుతప్పి లారీ బోల్తా

భిక్కనూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దరామేశ్వరనగర్ గ్రామం వద్ద 44వ జాతీయరహదారిపై గోధుమల లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బుధవారం తెల్లవారుజామున బోల్తాపడింది. మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడగా లారీడ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో లారీలోని గోధుమ సంచులు రోడ్డుపై, బయటపడగా మరోలారీలో వీటిని తరలించారు. కాగా ముందు వెళ్తున్న లారీని తప్పించబోయి ప్రమాదవశాత్తు లారీబోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా కొద్దిసేపు రోడ్డుపై వాహనాలు నిలిచిపోగా జీఎంఆర్, పోలీసు సిబ్బంది ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

● గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి



భిక్కనూరులో ఇందిరమ్మ ఆర్డర్ కాపీని అందజేస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతిఒక్కరికీ ఇంది రమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం భిక్కనూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులకు వారు మంజూరుపత్రాలను అందజేశారు. కార్యక్రమం లో గ్రామపంచాయతీ ఈవో మహేష్‌గౌడ్, విండో చైర్మన్ భూమయ్య, నాయకులు మహిపాల్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, సుదర్శన్, స్వామి, ఆంజనేయులు, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

దోమకొండ : మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఆర్డర్ కాపీ లను అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ గ్రామంలో 11 మందికి ఆర్డర్ కాపీలను అందజేశామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఆసాని సంతోష్‌రెడ్డి, సీనియర్ నాయకులు మద్దుల సత్యనారాయణ, ముదాం రాములు పాల్గొన్నారు.

'వాహనదారులు భిక్కనూరు టోల్‌గేట్‌కు తరలిరావాలి'

భిక్కనూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని వాహనదారుల నుంచి టోల్‌వసూళ్లు చేయడాన్ని నిరసిస్తూ గురువారం టోల్‌గేట్ వద్ద నిర్వహించే కార్యక్రమానికి వాహనదారులు అధికసంఖ్యలలో హాజరై విజయవంతం చేయాలని మండల ఐక్యకార్యాచరణ కమిటీ సభ్యులు బుధవారం కోరారు. కార్యక్రమంలో ఐక్యకార్యాచరణ కమిటీ సభ్యులు నాగర్తి చిన్నచంద్రారెడ్డి, మధుమోహన్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, రమేష్, మహేందర్‌రెడ్డి, అక్తర్‌పాషా, రాజశేఖర్‌రెడ్డి, సాయిరెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

కేసీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్ తరలిన బీఆర్ఎస్ నాయకులు

లింగంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు బుధవారం కేసీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్‌కు తరలివెళ్లారు. కాళేశ్వరం ప్రాజెక్టు విచారణకు వెళుతున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌కు తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ తెలిపారు.

వీడిన చిన్నకొడప్‌గల్ పంచాయతీ కార్యదర్శి హత్య కేసు

● ఎస్పీ రాజేష్‌చంద్ర



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డిటౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పిట్లం మండలంలోని రూమ్‌తండాకు చెందిన ధారవత్ కృష్ణ (28) అనే పంచాయతీ సెక్రటరీ మర్డర్ కేసు ఛేదించామని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్పీ తెలిపిన ప్రకారం... గత 8 నెలల క్రితం లింగంపేట మల్కయ్య అనే వ్యక్తి బతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వెళ్లి అక్కడే 3 నెలలు కూలి పనిచేసి, తిరిగి తన స్వగ్రామమైన చిన్నకొడప్‌గల్ వచ్చాడు. అతను ఇంటికి వచ్చినప్పటి నుంచి తన భార్య సుజాతకు ఆ గ్రామ పంచాయతీ సెక్రటరీ ధారవత్ కృష్ణతో వివాహేతర సంబంధం ఉందని గుర్తించాడు. ఈ విషయమై భార్యతో తరుచూ గొడవలు జరిగేవన్నారు. చివరకు తమ సంసారం చక్కబడాలంటే కృష్ణను చంపేయాలని దంపతులు నిర్ణయించుకున్నారు. వారి కులానికి చెందిన ఏరనోళ్ల బాలరాజ్, మల్కయ్యల సహాయంతో ఈనెల 5న రాత్రి సుజాతతో కృష్ణను ఇంటికి పిలిపించి నలుగురు కలిసి కత్తి, గొడ్డలి, ఇనుపరాడ్డు, రోకలితో విచక్షణరహితంగా కృష్ణపై దాడిచేసి చంపారు. తర్వాత కృష్ణ మృతదేహాన్ని అతని ద్విచక్రవాహనాన్ని ఊరి సమీపం లోని రెడ్డిచెరువులో వేశారు. ఇంటినుంచి వెళ్లిన కృష్ణ ఇంటికి తిరిగి రాకపోవడంతో తన తల్లి ధారవత్ మీరాభాయి 6వ తేదిన పిట్లం పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. 7న కనిపించకుండా పోయిన ధారవత్ కృష్ణ మృతదేహం, మోటార్ సైకిల్ రెడ్డిచెరువులో లభించడం, అతని శరీరంపై గాయాలుండడంతో మర్డర్ కేసుగా అనుమానించి బాన్సువాడ డీఎస్పీ విటల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుచేసి విచారణ చేపట్టామని తెలిపారు. విచారణలో మల్లయ్య, అతని భార్య సుజాత, ఏరనోళ్ల బాలరాజ్, మల్కయ్యలు కలిసి కృష్ణను హత్యచేసినట్లు తెలిందని వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలిం చనున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి మరణాయుధాలు, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.

'చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించండి'



మద్నూర్‌లో ర్యాలీ తీస్తున్న దృశ్యం

మద్నూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఎగ్‌బిర్యానీ భోజనం అందజేశారు. అనంతరం ఆయా గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సీడీపీవో కళావతి మాట్లాడుతూ మూడేళ్లలోపు పిల్లలను బడిలో చేర్పించేలా గ్రామపంచాయతీలను ప్రజలను భాగస్వాములను చేస్తున్నామని సూచించారు. ఈనెల 17 వరకు అమ్మ మాట అంగన్‌వాడీ బాట పేరుతో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాణి, సూపర్‌వైజర్ కవిత, మాజీ ఎంపీటీసీ సంగీత కుశాల్, గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్, అంగనవాడి టీచర్లు హెల్పర్లు గర్భిణీలు బాలింతలు, తల్లులు, కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : ఐదేళ్లలోపు పిల్లలందరిని దగ్గరలోని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజ ర్ వాణి అన్నారు. అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం నసుల్లాబాద్ మండల కేంద్రంలో అధికారులు, చిన్నారులతో కలిసి ర్యాలీ ప్రారంభించి ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీవో సూర్య కాంత్, ఆర్ఐ వెంకటస్వామి, ఏఎన్ఎం వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచ ర్లు, గర్భిణీలు,చిన్నారులు పాల్గొన్నారు.

బీర్కూర్ : మండల కేంద్రంలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఒకటోనంబర్ అంగన్‌వాడీ కేంద్రంలో సెల్ఫీ కార్నర్ ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ పిల్లలు, తల్లులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ సౌభాగ్య, సూపర్ వైజర్ సులోచన, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ సెక్రటరీ గంగారాం పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్ : జిల్లా కేంద్రంలోని 47వ వార్డులోని కమ్మరిగల్లిలో అంగన్‌వాడీ బాటను నిర్వహించారు. అమ్మమాట -అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా 30 నెలలు నిండిన పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గెరిగంటి స్వప్నలక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్ మంజుల పాల్గొన్నారు.

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే భూ భారతి

● అదనపు కలెక్టర్ విక్టర్



హండేకేలూర్ భూ భారతి సదస్సులో పాల్గొన్న అదనపు కలెక్టర్

మద్నూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దీని ద్వారా రైతుల భూ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. బుధవారం మండలంలోని హండేకేలూర్‌లో జరిగిన భూభారతి రెవెన్యూ గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముజీ బ్, నాయబ్ తహసీల్దార్ శివరామకృష్ణ, గిర్దావర్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : ధరణి పోర్టల్‌లో అనేక ఇబ్బందులు పడ్డ రైతుల ఇబ్బందులను తొలగించడానికే ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చామని తహసీల్దార్ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలో తిర్మన్‌పల్లిలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. భూమి విస్తీర్ణం సరిగా లేని, కబ్జాలో ఉండి రికార్డులో లేని రైతుల నుంచి దరఖాస్తులను రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. అన్నిగ్రామాల ప్రజలు రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకొని తమ ఇబ్బందులను దరఖాస్తుల ద్వారా రెవెన్యూ సిబ్బందికి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సువర్ణ అన్నారు. బుధవారం నసురుల్లాబాద్ మండలంలోని బొప్పాస్‌పల్లి గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ బావయ్య, గిర్దవర్ వెంకటస్వామి, సీనియర్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

రామారెడ్డి : ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలకు సంబంధించిన శానిటరీ వర్కర్స్‌కు బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రామారెడ్డి మండల కేంద్రంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శానిటరీ వర్కర్స్, సీఆ ర్పీలు మహమూద్, సురేఖ యుగంధర్, పవిత్ర, సృజన, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో స్వాగతం

(5వ పేజీ తరువాయి)

అసౌకర్యాలు కల్గించేలా చేశారు. ఇక ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉంటుంది. పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచడానికి గతంలో నియమించిన పారిశుధ్య సిబ్బందిని ప్రభుత్వం తొలగించింది. ఈ బాధ్యతను గ్రామ పంచాయతీలు, మున్సిపల్‌కు అప్పగించింది. శానిటేషన్ పనులు చేయడంలో మున్సిపల్, గ్రామ పంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. అటు వార్డులలో పనులు చేస్తూ ఇటు పాఠశాలలను శుభ్రం చేయాలంటే తమ వల్ల కావడం లేదని అంటున్నారు. పాఠశాలల్లోని తరగతి గదులను శుభ్రపరచడం నుంచి మొదలు పాఠశాల ఆవరణను మొత్తం శుభ్రం చేయలేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. దీంతో ఆయా పాఠశాలల్లో చెట్ల పొదలు, అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తోంది. దీంతో విద్యార్థులకు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం లేకపోలేదు. ప్రభుత్వం ప్రతీ పాఠశాలకు తిరిగి అటెండర్, స్వీపర్, స్కావెంజర్‌ను నియమించాలనే అభిప్రాయాలు ఉపాధ్యాయుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

బిల్లులు రాకపోవడంతో పనులు ఆపివేసిన కాంట్రాక్టర్లు

జిల్లాలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద విద్యుత్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల రిపేర్లు, మైనర్, మేజర్ రిపేర్లను యుద్ధ ప్రాతిపదికన చేసేందుకు పనులు చేపట్టారు. కానీ ఇప్పటి వరకు అనేక పాఠశాలల్లో పనులు కొనసాగుతుండడంతో ఈ పనులు ఎప్పటికీ అందుబాటులోకి వస్తాయనేది ప్రశ్నార్థకంగా మారింది. అదేవిధంగా గత ప్రభుత్వం మన ఊరు - మన బడి కింద విద్యుత్ సరఫరా, వంటగదులు, ప్రహరీ, డైనింగ్ గదులు, తరగతి గదుల నిర్మాణం, మరమ్మతులు, మరుగుదొడ్లు, కలరింగ్, గ్రీన్‌బోర్డుల ఏర్పాటు, కుర్చీలు, బెంచీలు, డిజిటల్ తరగతి గదులతో పాటు మరికొన్ని మైనర్, మేజర్ పనులు చేసేలా చర్యలు చేపట్టిన కాంట్రాక్టర్లకు బిల్లులు రాకపోవడంతో మధ్యలోనే పనులు ఆపివేశారు. చాలా పాఠశాలల్లో పిల్లర్ల వరకే పనులు మధ్యలోనే ఆగిపోయాయి. ఇటు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు నత్తనడకన సాగి, మరి కొన్ని చోట్ల మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులు ఈ సంవత్సరం కూడా అవస్థలు పడాల్సి వచ్చేలా ఉంది. ఇప్పటికీ అమ్మ ఆదర్శ పాఠశాలల బిల్లుల కోసం విద్యాశాఖ కార్యాలయం చుట్టు కాంట్రాక్టర్లు తిరుగుతునే ఉన్నారు.

పాఠశాలలకు వెళ్లని కొందరు ఉపాధ్యాయులు

పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు నెలల తరబడి పాఠశాలలకు వెళ్లని సంఘటనలు గతంలో ఉన్నాయి. యూనియన్ల పేరుతో అవసరం లేకున్నా విద్యాశాఖ కార్యాలయాలకు రావడం, మీటింగ్ లంటూ బయటకు వెళ్లి విద్యార్థులకు బోధన సరిగ్గా చేయక పోవడం లాంటివి చేస్తున్నారు. నూటికి ఆరవై శాతం మంది రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారంతో పాటు పొలిటికల్ మీటింగ్‌లకు హాజరవుతూ, ఇతర వ్యాపకాలను పెట్టుకుంటూ విద్యార్థులకు మాత్రం విద్యను అందించడం లేదని విమర్శలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఏకంగా పలు కార్యక్రమాల్లో ఉన్నతాధికారులతో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నా అధికారులు సైతం కనీసం ప్రశ్నించడం లేదంటే ఏ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల పనితీరు ఉందో అర్థం చేసుకోవచ్చు. పేరుకు ఫలానా పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తూ సంఘాల పేరుతో గాలికి తిరుగుతూ సొంత పనులను చక్కదిద్దుకుంటున్నారు. జీతాలను మాత్రం నెలనెలకు తీసుకుంటూ ఒక నెల అటు ఇటు అయితే నిత్యం బడికి పోయే ఉపాధ్యాయుల కంటే ముందే వీరే ప్రభుత్వం ఉపాధ్యాయుల జీతాలు వేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు.

నిబంధనలు పట్టించుకోని ప్రైవేట్ పాఠశాలలు

ప్రైవేట్ పాఠశాలల్లో నిబంధనలు బేఖాతరు చేస్తున్నా విద్యాశాఖాధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చాలా వరకు గుర్తింపు లేని పాఠశాలలు అనుమతి ఒక్కలా ఉంటే మరోలా పాఠశాలలు కొనసాగిస్తున్నవి కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. కేవలం కొన్ని పాఠశాలలకు అనుమతులు లేవని ప్రకటనలు చేస్తున్నా విద్యాశాఖాధికారులు ఆయా పాఠశాలలను ఎందుకు సీజ్ చేయడం లేదని, వాటిపై ఎందుకు చర్యలకు పూనుకోవడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇక చాలా పాఠశాలల్లో అర్హతలేని ఉపాధ్యాయులతో బోధిస్తూ కేవలం ధనార్జనే ధ్యేయంగా పని చేస్తున్న పాఠశాలలపై చర్యలు కరువయ్యాయని విద్యార్థి సంఘ నాయకులు పేర్కొంటున్నారు.

నేటి నుంచి పాఠశాలల పున:ప్రారంభం

బాన్సువాడటౌన్ : వేసవిసెలవులు ముగియడంతో పాఠశాలలు గురువారం నుంచి పున:ప్రారంభం కానున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయానికి చేరుకోవాలని మండల విద్యాధికారి నాగేశ్వరరావు సూచించారు.

మండలంలో అంగన్‌వాడీలు పున:ప్రారంభం

సదాశివనగర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు బుధవారం పున:ప్రారంభమయ్యాయి. వేసవి సెలవుల అనంతరం ప్రారంభమైన అంగన్‌వాడీ కేంద్రాలను శుభ్రపరిచి సిబ్బంది ముగ్గులు వేసి చిన్నారులకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అమర్లబండ అంగన్‌వాడీ కేంద్రంలో కంటివైద్య సహాయకులు హరికిషన్‌రావు 63మంది చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించారు.

మధ్యాహ్నభోజనంపై అప్రమత్తంగా ఉండాలి

సదాశివనగర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలు ప్రారంభమవుతున్న సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యా హ్నభోజన నిర్వాహకులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాధికారి యూసూఫ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మధ్యాహ్నభోజన నిర్వాహకులతో ఆయన ప్రత్యేకసమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. నేటినుంచి పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలల శుభ్రతపై ప్రత్యేకదృష్టి సారిస్తూ మధ్యాహ్న భోజ నం నిర్వహణపై తగుచర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ కార్యదర్శులు, యువజన సంఘాల సహకారం తీసుకుని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. కార్యక్రమంలో ఆయాపాఠశా లల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ప్రతీ పాఠశాల పరిశుభ్రంగా ఉండాలి

భిక్కనూరు : పాఠశాలలు పున:ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మండలంలోని అన్ని పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని మండల విద్యాధికారి రాజ్‌గంగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్కావేంజర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రతి పాఠశాల ఆవరణతో పాటుగా మరుగుదొడ్లు, టాయి లెట్స్, వాటర్‌ట్యాంకులు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేని యెడల సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్పీ మహిపాల్‌రెడ్డి, మండల ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, స్కావేం జర్లు పాల్గొన్నారు.

సిబ్బంది తప్పకుండా సమయపాలన చేపట్టాలి

● డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రభుకిరణ్



సిబ్బందితో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

భిక్కనూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): వైద్య సిబ్బంది తప్పకుండా సమయపాలన పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుకిరణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటుగా ఆరోగ్య ఉపకేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటుగా ఆరోగ్య ఉపకేంద్రాల్లో రిజిస్టర్‌లు, రికార్డులను పరిశీలించి టీబీముక్త్ భారత్, ఎన్‌సీడీ, ఇమ్యూనిజేషన్, కాన్పులు తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారిణీ యేమిమా, వైద్యురాలు దివ్య, హెచ్ వో వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులను నిషేధిస్తూ గ్రామస్తుల తీర్మానం



తీర్మానం చేస్తున్న గ్రామస్తులు

రాజంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి): రాజంపేట మండలంలోని కొండాపూర్, గుడితండా గ్రామాలలో బుధవారం బెల్ట్‌షాపులను నిషేధిస్తూ గ్రామస్తులు గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్ట్‌షాపుల వల్ల రైతులు, ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులకు తెలియకుండా చిన్నవయస్సులోనే పిల్లలు మద్యానికి అలవాటు పడుతున్నారని అన్నారు. మద్యం అందుబాటులో ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా మద్యానికి బానిసై యువత జీవితాలు పాడు చేసుకుంటున్నారని తెలిపారు. గ్రామాలలో పచ్చనిసంసారాల్లో మద్యం చిచ్చుపెడుతుందని అందుకే బెల్ట్‌షాపులు నిషేధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించామని తెలిపారు. ఒకవేళ తీర్మానం ఉల్లంఘించి గ్రామాల్లో మద్యం అమ్మితే లక్ష జరిమానా విధిస్తామని తెలిపారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శికి సన్మానం

భిక్కనూరు, జూన్ 11(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన బద్దం ఇంద్రకరణ్‌రెడ్డిని బుధవారం భిక్కనూరు, బీబీపేట, దోమకొండ మండలాల కాంగ్రెస్ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి ఆయనకు జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయామండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన దేవాదాయ అర్చకులు

మద్నూర్, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అర్చక సంఘం సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా సేవలం దిస్తున్న అర్చక ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు ఏర్పాటు చేయడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి కొండసురేఖ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజప్ప, మండల అధ్యక్షులు వెంకట్ పాల్గొన్నారు.

మదన్‌మోహన్‌కు మంత్రి పదవి రావాలని పూజలు

లింగంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌కు మంత్రి పదవి రావాలని కోరుతూ ఏడుపాయల దుర్గమ్మకు పూజలు నిర్వహించారు. జిల్లాలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని వారు కోరారు. రాష్ట్రంలో వెనుక బడిన ప్రాంతం ఎల్లారెడ్డి నియోజకవర్గం అని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇచ్చి అభివృద్ధి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామకృష్ణా గౌడ్, నాయకులు రవీందర్‌చారి, జనార్ధన్ గౌడ్, ప్రశాంత్, మదర్‌పాషాలతో పాటు నాయకులున్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

లింగంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎంపీడీవో నరేష్ అన్నారు. ఆయన బుధవారం లింగంపేట మండలంలోని లింగంపల్లి (ఖుర్దు) ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సబ్‌సెం టర్‌ను ఆయన తనిఖీ చేశారు. సబ్‌సెంటర్‌లో ఉన్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందులు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. అనంతరం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని ఆయన పరిశీలించారు. గ్రామంలో ప్రతీఇంటికి ఇంకుడు గుంతను నిర్మించుకోవాలని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎం పీవో మలహరి, ఎంపీఎం నరేందర్‌లున్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

లింగంపేట, జూన్ 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని లింగంపేట, పర్మల్ల, కొండాపూర్, కంచుమల్ గ్రామా లలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అబ్దుల్ వాహబ్, పర్మల్లకు చెందిన మాజీసర్పంచ్ గంగయ్య, కొండాపూర్ మాజీఉపసర్పంచ్ సందీప్‌గౌడ్, కొండాపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బట్టుసాయిలు, కొండాపూర్ బీజేపీ గ్రామకమిటీ అధ్యక్షుడు రవీందర్, కంచుమల్ బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు ఆశోక్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

'పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా పదవులు వస్తాయి'

కామారెడ్డిటౌన్, జూన్ 11(ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం కష్టపడ్డ వారికి తప్పకుండా పదవులు వస్తాయని టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. బుధవారం కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు మారుపేరని పార్టీలో కష్టపడి పనిచేసే వారిని గుర్తిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా తనకు పదవి రావడానికి ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీ చొరవే కారణమని అన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు రాబోయేరోజుల్లో షబ్బీర్‌అలీ సూచనల మేరకు పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - కరాటే కిడ్
ప్రియా 70 - ఖలేజా
ప్రియా 35 - సింగిల్

బాన్సువాడ

మహేశ్వరి - థగ్ లైఫ్
వెంకటేశ్వర - శ్రీశ్రీశ్రీరాజావారు

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

